షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 322 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 12 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 322 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 12 October 2024 PAGES : 8 PRICE : 5/-



## భావితరాల భవిష్యత్ కోసమే
# హైడ్రా ఏర్పాటు

- మూసీ అభివృద్ధికి రూ. లక్షా యాభై వేల కోట్ల కేటాయించినట్లు వస్తున్న వార్తల్లో ఎక్కడా నిజం లేదు
- సురేఖను తప్పిస్తారని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్న పీసీసీ చీఫ్
- నాగార్జున, అక్కినేని కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను ఆమె వెనక్కి తీసుకున్నారని వెల్లడి
- కొండా సురేఖ అలా మాట్లాడి ఉండాల్సింది కాదన్న మహేశ్ కుమార్ గౌడ్
- ఫిరోజ్‌ఖాన్‌పై మజ్లిస్ దాడి అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్న పీసీసీ చీఫ్

హైదరాబాద్

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో హీరో అక్కినేని నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ వెనక్కి తీసుకున్నారని పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. - మిగతా3లో

## ప్రతి విద్యార్థికి
# నాణ్యమైన విద్య

- 5 వేల పాఠశాలలను మూసేసిన కేసీఆర్.. సీఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు
- "దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న
- ప్రభుత్వం ఏర్పడిన రోజునే వాగ్దానం చేశాం
- రాష్ట్రాన్ని విద్యా, వైద్య రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తాం
- దళితులకు, గిరిజనులకు విద్యను దూరం చేసేందుకు బీఆర్ఎస్ తన ప్రభుత్వ పాలనలో పాఠశాలలను మూసివేసింది
- ప్రతి బిడ్డ.. చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే కోరిక
- సామాన్య, పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన అందించేందుకు తాము నియోజకవర్గానికి ఒక స్కూల్.. 20 నుండి 25 ఎకరాలలో నిర్మిస్తున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకుపైగా పాఠశాలలను మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూసేయించారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గులో శుక్రవారం రేవంత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "దసరా నాలుగు కోట్ల ప్రజలకు సుఖ శాంతులు ఇవ్వాలని కోరుకుంటున్న. ప్రభుత్వం ఏర్పడిన రోజునే - మిగతా3లో



పాఠకులకు.. శ్రేయోభిలాషులకు.. ప్రకటనకర్తలకు..
దసరా శుభాకాంక్షలు

## సెలవు

నేడు దసరా పండుగ సందర్భంగా కార్యాలయానికి సెలవు కావున ఆదివారం పత్రిక వెలువడదు పునర్దర్శనం సోమవారం.

## తహసీల్దార్ల బదిలీలకు
# గ్రీన్ సిగ్నల్

- గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న చూపులకు తెర పడింది.
- తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ మొదటి నుంచి చేసిన కృషికి ఫలితం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్ వంటి ఉన్నతాధికారులను టీజీటీఏ అధికారులు ఇప్పటికే కలిశారు



హైదరాబాద్

ఎట్టకేలకు రాష్ట్రంలో తహసీల్దార్ల ఎన్నికల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లు తమ సొంత జిల్లాలకే తిరిగి వెళ్లిపోయే విధంగా అవకాశం కల్పించాలని తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ మొదటి నుంచి చేసిన కృషికి ఫలితం దక్కింది. దీంతో గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న చూపులకు తెర పడింది. అయితే, ఇదే విషయాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు సీసీఎల్‌ఏ నవీన్ మిట్టల్ వంటి ఉన్నతాధికారులను టీజీటీఏ అధికారులు - మిగతా3లో



## ప్రాణాలు తీసిన
# ఫైరింగ్ ప్రాక్టీస్

- గన్ మిస్‌ఫైర్ అయ్యి ఇద్దరు హైదరాబాదీలు మృతి
- దేశసేవ చేయాలని భావించిన వారు ఆ ఆశ తీరకుండానే అసువులు బాసారు.
- మృతులు విశ్వరాజ్ సింగ్ (20), సైఫత్ షిట్ (21) గా గుర్తింపు

## యుద్ధాలు చేసే యుగం ఇది కాదు



- యురేసియా, వెస్ట్ ఏషియాలో శాంతి స్థాపన జరగాలి
- యుద్ధ క్షేత్రాల నుంచి సమస్యలకు పరిష్కారాలు దొరకవు
- స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ విధానాల వల్ల ఈ ప్రాంతంలో శాంతి నెలకొంటుంది
- దక్షిణ చైనా సముద్రంలో శాంతి, భద్రత, స్థిరత్వం వల్లే.. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి ఉంటుంది
- చర్చలకు, దౌత్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రధాని నరేంద్ర మోదీ

## ఏపీకి నిధులు..
# తెలంగాణకు గుండు సున్నా



- కేంద్రంపై హరీశ్ ఫైర్
- గోదావరి పుష్కరాలకు ఏపీకి రూ. 100 కోట్లు ఇచ్చారన్న హరీశ్
- కేంద్ర బడ్జెట్ లో ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు ఇచ్చారని వ్యాఖ్య
- తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మండిపాటు
- తెలంగాణకు నిధులు తేవడంలో కాంగ్రెస్, బీజేపీ విఫలం : హరీశ్ రావు

హైదరాబాద్

తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మరోసారి గుండు సున్నా ఇచ్చిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి - మిగతా3లో



## టాటా ట్రస్ట్ చైర్మన్‌గా
# నోయల్

- టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయెల్ టాటాకు ఆమోదం తెలిపిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు
- రతన్ టాటా సవతి తల్లి కొడుకే నోయెల్ టాటా
- 2000 ఆరంభంలో కంపెనీలోకి అడుగు
- నాటి నుంచి కంపెనీ ఎదుగుదలకు విశేషంగా కృషి చేస్తున్న నోయెల్ టాటా

## సీఎం రేవంత్ రెడ్డి ముందు దానికి
# సమాధానం చెప్పాలి

- రేవంత్ రెడ్డి మూసీ ప్రాంతంలో పర్యటించి కూల్చివేతలకు ఒప్పించాలి
- కిషన్ రెడ్డి డిమాండ్
- కూల్చివేతలు అంత ఈజీ కాదన్న కిషన్ రెడ్డి
- మూసీ రిటర్నింగ్ వాల్‌ను నిర్మించి కూడా సుందరీకరణ చేయవచ్చని వెల్లడి
- రేస్ కోర్స్ అమ్మి మరీ సుందరీకరణ పనులు అవసరం లేదన్న కేంద్రమంత్రి
- హైడ్రాకు గవర్నర్ చట్టబద్ధత కల్పించడం సాధారణ ప్రక్రియ
- బాధితులు ఎవరూ భయపడొద్దు
- మూసీ బాధితుల కోసం బీజేపీ పోరాటం చేస్తోంది



హైదరాబాద్

కూల్చివేతలు అంత ఈజీ కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మూసీ ప్రాంతంలో పర్యటించి ప్రజలను ఒప్పించాలని కేంద్రమంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో పేదల ఇళ్ల కూల్చివేత సరికాదన్నారు. ఇక్కడి పేదలకు బీజేపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇక్కడ నివసించే ప్రజలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడబెట్టుకొని ఇళ్లను కొనుక్కున్నారని తెలిపారు. అలాంటి వాటిని కూల్చడమేమిటన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదోళ్ల ఇళ్లు కూల్చడాన్ని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఖండించారు. వారికి బీజేపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు ఎంతో కష్టపడి చిన్నచిన్న - మిగతా3లో

## అమెరికా వర్జినియా యూనివర్సిటీలో స్టెమ్స్ స్టీల్ సెల్స్ క్యాన్సర్ జీవ శాస్త్రంలో ఉద్యోగం సంపాదించిన డాక్టర్ సోమయ్య

ఎంతోమంది యువకులకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ సోమయ్య ను ఘనంగా సన్మానించిన బాలెంల సైదులు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి అక్టోబరు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రానికి చెందిన డా "చిన్నపాక సోమయ్య పేదరికంతో ఎన్నొ కష్టాలు అడ్డు వచ్చినా అన్నిటికీ ఎదురొడ్డి అనుకున్న లక్ష్యం దిశగా వెళ్లి నేడు ఎంతో మంది యువకులకు ఆదర్శంగా నిలవడం జరిగింది. చిన్నతనంలో మేకలు కాస్తూ ..పశువులను కాస్తూ.. మరో పక్క పుస్తకాలతో కుస్తీ పట్టేవాడు.ఆ సమయంలోనే ఐఐటి గౌహాతి లో పీహెచ్డీ పూర్తి చేయడం జరిగింది. తర్వాత అమెరికాలోని విర్జీనియా యూనివర్సిటీలో స్టెమ్ సెల్స్ క్యాన్సర్ జీవశాస్త్ర శాస్త్రవేత్తగా ఉద్యోగం సంపాదించాడు. దాదాపు పదేళ్ల తర్వాత తన సొంత గ్రామానికి రావడంతో..కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గ్రామ అభివృద్ధి కొరకు పరితపించే వ్యక్తి బాలెంల సైదులు మర్యాదపూర్వకంగా కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది.భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని విద్య పరంగా అన్ని విధాలుగా అండదండలు అందించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో నారబోయిన కృష్ణ,బాలెంల మహేందర్ నారబోయిన కుమార్ పనికెర సూర్య కుమార్ బోయపల్లి మధు గౌడ్ సకినాల బాలరాజు కందుకూరి అనిల్ బాలెంల మధుకర్ బాలెంల జీవన్ పేరుమండ్ల నిఖిల్ బాలెంల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## షమీ పూజ ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి కృష్ణారావు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 11 :** విజయదశమి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ పట్టణ పరిధిలో నిర్వహించనున్న షమీ పూజ జంబి గద్దె ప్రాంతాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పరిశీలించారు ఇటీవల జంబి గద్దె ఆధునీకరణ కోసం ఆరు లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కృష్ణారావు కోరారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ఎంబేరి నాగభూషణం అన్నం అనిల్ ఆడెపు మధు పుప్పాల ప్రభాకర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ వెంక గౌడ్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

## గోదావరి నది రత్నాల మడుగు ప్రాంతంలో శివాలయం నిర్మాణానికి భూమి పూజ



**షణ్ముఖ వెలుగు ఇబ్రహీం పట్నం ప్రతినిధి అక్టోబరు 11:** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలోని గోదావరి నది తీరంలోని రత్నాల మడుగు ప్రాతం లో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శివాలయం ఏర్పాటు కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. గోదావరి నదికి వచ్చే భక్తుల సౌకర్యం కొరకు ఆధ్యాత్మిక భావం కలిగే విధంగా శివాలయాన్ని నిర్మించి దేవతా మూర్తులను ప్రతిష్టింప జేయనున్నట్లు అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎడిపెల్లి గంగారెడ్డి నాయకులు సున్నం సత్యం దేశెట్టి రాజారెడ్డి పెంట లింబాద్రి అసతి పెద్ద రాజం రాధారపు దేవదాస్ నాంపల్లి వెంకటాద్రి మాలేపు శ్రీనివాస్ దోనికెన రాజేష్ కోటగిరి వెంకటస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు బర్మా మల్లయ్య ఉపాధ్యక్షుడు గోడీల భూమేశ్ గౌడ్ కోశాధికారి పుప్పాల నరేందర్ రాపర్తి దేవేందర్ కమిటీ సభ్యులు అంకతి రాజన్న ఎస్కిల శ్రీనివాస్ నూనె సంతోష్ రాధారపు లింగం గుడ్ల రాజేందర్ పల్లి పెద్దులు మెగిలి స్వామి దాస్ తరి రాజ్ కుమార్ పట్నం లక్ష్మణ్ అక్కపెల్లి గోపాల్ గాంధారి శ్రీకాంత్ అల్లకుంట లస్మయ్య అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు మంత్ర రాజం అరవింద్ కృష్ణాచార్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జెండా మార్చకుండా ఇప్పటికీ కాంగ్రెస్ జెండాను మోస్తున్న డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 11:** విశ్వబ్రాహ్మణ కులంలో పుట్టి మెట్ పల్లి పట్టణానికి ఆనుకుని ఉన్న రేగుంట గ్రామంలో ఆర్ఎంపీ గా వైద్య వృత్తిని ప్రారంభించి 1997 సంవత్సరంలో ఉప ఎన్నికల సందర్భంగా అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమిరెడ్డి జ్యోతక్క కు మద్దతుగా స్వర్గీయ కొమిరెడ్డి రాములు పిలుపు మేరకు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశం కొరకు చేసిన సేవలు కు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరి అప్పటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీలో మచ్చలేని నాయకుడిగా గత 19 సంవత్సరాల పాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సేవలందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో లో ఒక రికార్డు నెలకొల్పి మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసి పార్టీ కొరకు ఎన్నో పోరాటాలు చేసి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు పిలుపుమేరకు ముత్యం పేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కొరకు 560 రోజులకు పైగా ధర్నాలు రాస్తారోకోలు నిరాహార దీక్షలు చేసి రాష్ట్ర స్థాయిలో ఒక గుర్తింపు తెచ్చుకొని తెలంగాణ రాష్ట్ర ప్రస్తుత ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రియ శిష్యుడిగా కొనసాగుతూ పట్టణంలో సాయి శ్రీనివాస హాస్పిటల్ ప్రారంభించి ఎంతో మంది పేదలకు ఎన్నో రకాలుగా వైద్య సేవలు చేస్తూ 200 కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004 సంవత్సరంలో హైదరాబాదులోని హొటల్ వైస్రాయ్ లో ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది పేదలకు రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసిన సేవకు గుర్తింపుగా ఇందిరాగాంధీ సద్భావన అవార్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సుర్జిత్ సింగ్ బర్నాల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఆధ్యాత్మిక గా హనుమాన్ దీక్ష దారుడిగా ఎన్నో దైవ కార్యాలు నిర్వహిస్తూ ఇటు వైద్య వృత్తికి అటు కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేస్తూ తనను నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేస్తూ పోరాటం కొనసాగిస్తు మాజీ ఎమ్మెల్యే లు కొమిరెడ్డి జ్యోతక్క స్వర్గీయ కొమిరెడ్డి రాములు ప్రస్తుత కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావుకు ముఖ్య అనుచరుడిగా ఇప్పటి వరకు ఎలాంటి పదవి ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ కొరకు ఎంతో కష్టపడిన నాయకున్ని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ను ఉన్నత పదవిలో చూడాలని అభిమానులు మిత్రులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు

# 'ప్రవాసీ ప్రజావాణి' నిర్వాహణకు మార్గదర్శకాలు జారీ

స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఉత్తర్వుల ప్రతులను విడుదల చేసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు




**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు అక్టోబరు 11 :** హైదరాబాద్ లోని ప్రజా భవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ ఇతర గమ్యస్థాన దేశాల కార్మికులు ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన 'ప్రవాసి ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కేంద్రం నిర్వహణకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.

ప్రజావాణి ప్రతి మంగళవారం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సెప్టెంబర్ 16న జారీ చేసిన జీవో నెం.205 కు కొనసాగింపుగా సాధారణ పరిపాలన శాఖ లోని ప్రవాస భారతీయుల (జీఏడి - ఎన్నారై) విభాగం పక్షాన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈనెల 9న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) మార్గదర్శకాల మెమో జారీ చేశారు. 'ప్రవాసీ ప్రజావాణి' లో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి సంస్థాగతంగా ప్రామాణికరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

'ప్రవాసీ ప్రజావాణి' నిర్వహణ మార్గదర్శకాల ఉత్తర్వుల ప్రతులను శుక్రవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి విడుదల చేశారు. టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి, దుబాయి లోని గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి అధ్యక్షులు గుండెల్లి నర్సింలు స్వచ్ఛంద సేవకులు శాంతి ప్రియ యాదవ్ (మలేసియా), బషీర్ అహ్మద్ (ఒమాన్ రిటనీ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'ప్రవాసీ ప్రజావాణి' నిర్వహణకు చక్కటి ఏర్పాటు చేసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి, నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

**'ప్రవాసి ప్రజావాణి' మార్గదర్శకాలు**

గల్ఫ్, ఇతర గమ్యస్థాన దేశాల కార్మికులు, ఎన్నారైల కోసం ఏర్పాటు చేసిన 'ప్రవాసీ ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంలో విదేశాల్లో ఉన్న బాధితుల పక్షాన వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయవచ్చు. తదుపరి చర్యల కోసం ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపిస్తారు.

**జీఏడి - ఎన్నారై విభాగం పరిధిలో:**

గల్ఫ్ తదితర దేశాల నుంచి మృతదేహాలను ఇండియాకు తెప్పించడం, విదేశాల నుంచి వచ్చిన శవపేటిక లను హైదరాబాద్ విమానాశ్రయం నుంచి స్వగ్రామం వరకు ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం (దారిద్ర్య రేఖకు దిగువన - బీపీఎల్ వారికి), పేషేంట్లను స్వదేశానికి రవాణా చేయడం, విదేశీ జైళ్లలో ఉన్నవారికి న్యాయ సహాయం చేసి విడుదలకు కృషి చేయడం, వీసా గడువును మించి (ఓవర్ స్టే) అక్కడే నివసించడం, అత్యవసర పరిస్థితులు, క్షమాభిక్ష (ఆమ్నెస్టీ), జీతం బకాయిలు ఇప్పించడం విదేశాలలో మన వారికి అవసరమైన అన్ని సేవలను జీఏడి - ఎన్నారై విభాగం నేరుగా పర్యవేక్షిస్తుంది. విదేశాలలోని భారత రాయబార కార్యాలయాలు, ఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో అనుసంధానము చేస్తుంది.

ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ అడ్రస్ పేజీ, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విదేశంలోని వివరాలు , తెలంగాణలోని కుటుంబం వివరాలు మొబైల్ నెంబర్ లు సమకూర్చాలి.

**ఎన్నారై మహిళా పోలీస్ విభాగం పరిధిలో:**

విదేశాల్లోని ఎన్నారై కుటుంబ వివాదాల పరిష్కారం గురించి వచ్చిన దరఖాస్తులను తదుపరి చర్యల కోసం హైదరాబాద్ లక్డీకాపూల్ లోని పోలీస్ కార్యాలయంలోని ఎన్నారై విమెన్ సెల్ కు పంపిస్తారు. ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ అడ్రస్ పేజీ, ఆధార్ కార్డు మ్యారేజ్ సర్టిఫికెట్ పోలీస్ ఎఫ్ఐఆర్ విదేశంలోని వివరాలు తెలంగాణలోని కుటుంబ వివరాలు మొబైల్ నెంబర్ లు సమకూర్చాలి.

**ఏజెంట్ల మోసాలు - పోలీస్ శాఖ పరిధిలో:**

నకిలీ ఏజెంట్లు, చీటింగ్ కేసులు, విదేశాలకు సంబంధించిన ఇతర సారూప్య సమస్యలపై తదుపరి చర్యల కోసం సంబంధిత కమీషనర్ ఆఫ్ పోలీస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కు బదిలీ చేస్తారు. ఈ సేవలు వినియోగించుకోవడానికి తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ తదితర వివరాలు అందజేయాలి.

**గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రే షియా**

రూ.5 లక్షల ఎక్స్ గ్రే షియా (మృతధన సహాయం) కోసం గల్ఫ్ దేశాలలో చనిపోయిన వ్యక్తి జీవిత భాగస్వామి (భార్య / భర్త), పిల్లలు, తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ విజ్ఞప్తిని సంబంధిత జిల్లా కలెక్టర్లకు బదిలీ చేస్తారు. నేరుగా జిల్లా కలెక్టర్లకు దరఖాస్తు చేసుకోవడం మంచిది. తెల్ల కాగితంపై అభ్యర్థన లేఖ, పాస్ పోర్ట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భారత రాయబార కార్యాలయాలు జారీ చేసిన మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలి.

**గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు:**

గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో అడ్మిషన్ల కొరకు వచ్చిన దరఖాస్తులను తదుపరి చర్యల కోసం విద్యా శాఖకు బదిలీ చేస్తారు. తెల్ల కాగితంపై దరఖాస్తు, పాస్ పోర్ట్ మొదటి పేజీ అడ్రస్ పేజీ, ఆధార్ కార్డు, విద్యార్థి సర్టిఫికెట్లు సమర్పించాలి.

# 9వ రోజు మహిషాసురమర్ధిని రూపంలో దుర్గమ్మ దర్శనం





**అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరణ**

**భక్తుల తాకిడితో క్రిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం**

**షణ్ముఖ వెలుగు కరీంనగర్ ప్రతినిధి అక్టోబరు 11:** కరీంనగర్ మహాశక్తి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంబరాన్ని అంటాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం ( 9 వ రోజు) శ్రీ మహిషాసురమర్దిని రూపంలో దర్శనమిచ్చారు. దేవీ దర్శనం కోసం ఉదయం నుంచి సాయంత్రం దాకా భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. భవానీ మాత శరణు ఘోష తో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు వేలాది గా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రుద్ర సహిత చండి హోమం నిర్వహించారు. అనంతరం సంజయ్ ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. తనని కలవడానికి వచ్చిన పార్టీ శ్రేణులను కలిసి ముచ్చటించారు. అభిమానులతో సెల్ఫీలు దిగారు. సాయంత్రం ఆలయ ఆవరణలో నిర్వహించిన మహిషాసుర వధ కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు కావడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ జాతీయ నాయకులు అభయ్ పాటిల్ కాసేపట్లో మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు తర్వాత కేంద్రమంత్రి తో కలిసి దాండియా కార్యక్రమాన్ని వీక్షించనున్నారు. దాండియా కోసం మహిళలు యువత అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి.

# పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

**5 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు**

**2008-2009 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 11:** సమాజంలో తల్లీ తండ్రీ గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్వాతి ఫంక్షన్ హాల్ లో కాకతీయ విద్యార్థుల 2008-09 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు పట్టణ సీఐ వరంగంటి రవి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులై తే విద్యను బోధించిన గురువు రెండవ గురువని నవ మాసాలు మోసి కనీ పెంచితే బాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో ఆత్మీయ పలకరింపులు ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు చెప్పిన ఆనాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య ,వైవాహిక ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

...పటేల్ వంశీ రెడ్డి





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని దీంతో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలుపుతూ ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం చేత మురుగు నీరు నిలిచిపోవటంతో దోమల కు ఆవాసంగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. ప్రజా ఆరోగ్య సమస్యలను కాపాడేందుకు మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించారని కోరారు. ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు అండర్ డ్రైనేజీ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ పరిధిలోని కాలనీల సమస్యలు తీర్చేందుకు ఆయా వార్డు కౌన్సిలర్ లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కోరుట్ల శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో సామూహిక చండీ హావనం మహా అన్నదానం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 11:** కోరుట్ల పట్టణంలో శ్రీ శివ మార్కండేయ కోటి నవ దుర్గా ఆలయం లో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గాష్టమి పురస్కరించుకుని సామూహిక చండి హావనం జరిపి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధమాత మహా గౌరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా అమ్మవారిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్ లు మాట్లాడుతూ ప్రతి ఏటా లాగానే ఈ సారి కూడా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అందులో భాగంగా దుర్గాష్టమిని పురస్కరించుకొని చండీ హావనం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘము అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ఉపాధ్యక్షుడు కటుకం వినయ్ ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కుమార్ సహాయ కార్యదర్శి గోసికొండ కుమార స్వామి కోశాధికారి అందె రాజ్ కుమార్ యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా మా గోస చూడండి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి అక్టోబరు 11:** మెట్ పల్లి పట్టణంలోని విజ్ డమ్ స్కూల్ ప్రక్కన గల చెరువు మత్తడి కాల్వపై నిర్మించిన బ్రిడ్జి గత రెండు సంవత్సరాల క్రితం భారీ వర్షాలు కురవడంతో బ్రిడ్జి కూలిపోయింది అప్పటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది అధికారులకు కౌన్సిలర్ లకు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఆ బ్రిడ్జి పునర్ నిర్మాణం కాలేదు ఈ కాల్వ పక్కన సుమారు 50 ఎకరాల వరకు పంట పొలాలు ఉన్నాయి పంట పొలాలకు పోయే రహదారి లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తీసుకురావడానికి సరైన రహదారి లేక ఎంతో మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు మా గోస ను గుర్తించి ఆ బ్రిడ్జిని పునర్ నిర్మించి రహదారి సౌకర్యాన్ని కల్పించి ఆదుకోవాలని రైతులు ప్రజలు కోరుతున్నారు

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధికార ప్రతినిధిగా రాసమల్ల శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 11:** శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన ఉద్యమకారుడు రాసమల్ల శ్రీనివాస్ ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ నియమించినట్లు జిల్లా చైర్మెన్ కనకం కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాసమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కు అలాగే ఇందుకు సహకరించిన రాష్ట్ర సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కు జిల్లా చైర్మన్ కుమారస్వామి తో పాటు మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ఏకం చేసేందుకు ఉద్యమకారుల ఫోరం బలోపేతం చేసేందుకు పాటుపడతానని పేర్కొన్నారు.

## తొమ్మిదో రోజు మహంకాళి అవతారంలో దుర్గాదేవి



**షణ్ముఖ వెలుగు శంకరపట్నం ప్రతినిధి అక్టోబరు 11:** శంకరపట్నం మండలం కొత్త గట్టు లో శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు నూతన కమిటీ అధ్యక్షుడు ఎడ్ల కొండల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో తొమ్మిదవ రోజు అమ్మవారు మహంకాళి అవతారంలో ప్రజలకు భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాదేవి కమిటీ ఉపాధ్యక్షుడు గరిగే రంజిత్ కుమార్ మండపం ఆవరణలో స్థానిక పురోహితులు శేషం మురళీధరచార్యులు శేషాచార్యుల మంత్రోత్సవాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు. బొమ్మ మల్లేష్ పైడిపల్లి కుమారస్వామి ఇంటి నుండి అమ్మవారికి నైవేద్యం తో గ్రామ ప్రజలు మహిళలు శివశక్తుల పూనకాలతో అమ్మవారి పాటలతో డప్పు చప్పుళ్లతో కోలాటాల తో స్వాగతం పలుకుతూ మందిరం వద్దకు చేరారు. దుర్గా దేవి మందిరం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది.

## మద్యం సేవించి గొడవలు చేస్తే కేసులు తప్పవు

**దసరా పండగ ప్రశాంతంగా జరుపుకోవాలని**

**జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి**





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి అక్టోబరు 11:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామ ప్రజలకు గ్రామ పెద్దల తో సిఐ సమావేశం నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఐ తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనవసరమైన గొడవలకు తెరలేపిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సిఐ సూచించారు. ప్రజలందరూ కూడా ప్రశాంతమైన వాతావరణంలో దసరా పండుగ నిర్వహించుకొని మిగతా వారికి ఇబ్బంది కలగకుండా సంతోషంగా ఉండాలని సిఐ వరగంటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ పొనగంటి సారంగం బిట్ల మోహన్ పొనగంటి విజయ మల్లయ్య గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు. దసరా పండుగ సందర్భంగా మండల ప్రజలందరికీ పట్టణ సీఐ వరగంటి రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి మీ జీవితాల్లో విజయాలను చేకూర్చాలని ఆయన తెలిపారు

## ఘనంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పల్లకి సేవ



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 11:** మండలంలోని మొగిలిపేట గ్రామంలో శు క్రవారం రోజున ఘనంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పల్లకి సేవ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సన్నాయి వాయిద్యాలు మహిళల మంగళ హారతులు పురోహితుడు శ్రీనివాస చార్యుల వేద మంత్రాల ఉచ్చారణ తో ఆద్యాంతం భక్తి శ్రద్ధలతో ఊరి పుర వీధుల గుండా స్వామి వారి పల్లకి సేవ కొనసాగింది. ఇట్టి పల్లకి సేవలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మహబూబ్ ఖాన్ దేవాదాయ కమిటీ చైర్మన్ ఎదులపురం నరేష్ కమిటీ సభ్యులు మహిళలు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకుల జీవితాలతో చెలగాటమాడుతున్న

# హైదరాబాద్ లోని ఎస్ కె మెడికల్ సెంటర్






**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన పోతుగంటి చంద్రశేఖర్ గౌడ్ రాకేష్ రంజిత్ ప్రశాంత్ అను నలుగురు యువకులు చెప్పిన కథనం ప్రకారం ఉన్న ఊరిలో ఉపాధి లేక గల్ఫ్ దేశమైన సౌదీ వెళ్దామని నిర్ణయించుకొని ఏజెంట్ లను సంప్రదించగా ముందుగా హైదరాబాదు కాకతీయ నగర్ కాలనీ నానల్ నగర్ లోని ఎం ఎన్ టవర్ 9-4-84/20 అడ్రస్ లో గల ఎస్ కె మెడికల్ సెంటర్ లో మెడికల్ చేయించుకోవాలని సూచించగాని అక్కడికి వెళ్లి డాక్టర్ జలాల్ మహ్మద్ డాక్టర్ నదీరా సుల్తానా వద్ద మెడికల్ చేయించుకున్నామని అయితే మెడికల్ టెస్టు లు చేస్తున్న సమయంలోనే బరువు చెక్ చేసుకోమని చెప్పి చూసుకునే సమయంలో ఏలాంటి సూచనలు లేకుండానే ఒక వాక్సిన్ వేశారని అది కూడా ఎలాంటి ప్రాథమికంగా క్లీనింగ్ లేకుండానే డ్రెస్ పైనుండే ఆ వ్యాక్సిన్ కుడి భుజానికి వేశారని తరువాత వారు మెడికల్ ఫిట్ అయినట్టుగా సర్టిఫికెట్ ఇచ్చారని ఆ సర్టిఫికెట్ చేత పట్టుకొని ఎన్నో కలలు కంటూ వారి కష్టాలు వారి పిల్లలకు రాకూడదని తనకు తాను బందీగా మారుతానని తెలిసి కూడా కష్టాన్ని నమ్ముకుని కన్నీళ్లు దిగమింగుకొని కన్న వాళ్లను కట్టుకున్న భార్యను పుట్టిన పిల్లలను విడిచి ఉపాధి వేటలో తానేదో సాధిస్తానని తనను తాను నమ్ముకుంటే ఆ వాక్సిన్ వేసాక 15 నుండి 20 రోజుల తర్వాత వాక్సిన్ వేసిన చోట చిన్న గడ్డలా అయ్యిందని తగ్గుతుంది కదా అనుకొని సౌదీ వెళ్లడం జరిగిందని

అది కొంచెం కొంచెం పెరిగి ఒక పెద్ద గడ్డలా అయ్యిందని డాక్టర్ మందులు ఇచ్చినా కూడా తగ్గలేదు 40 రోజుల తర్వాత ఆ గడ్డ నుండి రక్తం రావడం మొదలైందని సౌదీ హాస్పిటల్ లో డాక్టర్ పరీక్షించి సర్జరీ చేయాలని ఇన్ ఫెక్షన్ ఎక్కువగా ఉంది అని చెప్పగా ఈ విషయం వాళ్ల స్నేహితులతో చెప్పగా ఒక్కొక్కరుగా ఎస్ కె మెడికల్ సెంటర్ లో వాక్సిన్ వేసుకున్న వాళ్ళకి ఇలానే అవుతుంది అని తెలుసుకొని వెంటనే కంపెనీ







కి విషయం చెప్పి ఇండియా వెళ్ళడానికి అనుమతి కావాలి అని అడిగితే ఇవ్వకపోవడంతో

కుటుంబ సభ్యులకు ఇంటి దగ్గర ఉన్న మిత్రులకు విషయం చెప్పడంతో అందరూ కలిసి ఇండియన్ ఎంబసీ లో దరఖాస్తు చేయడం జరిగింది అయినా కూడా కంపెనీ పంపలేదు ఇండియా పంపించడానికి కంపెనీ మా ఒక్కొక్కరి దగ్గర నుండి 5000 సౌదీ రియాల్స్ తీసుకొని పంపడం జరిగింది ఇండియా వచ్చాక హాస్పిటల్ లో ఆపరేషన్ చేసుకోవడం జరిగింది అయితే మళ్లీ రెండు నెలల తర్వాత ఈ ఇన్ఫెక్షన్ తిరిగి రావడం ఆశ్చర్యానికి ఆందోళనకు గురిచేసిందని అయితే ఇది కేవలం కోరుట్ల మండల పరిధిలోనే మాకు తెలిసినవి ఈ 6 కేసులు జరిగాయని తెలియనివి ఉమ్మడి కరీంనగర్ నిజామాబాద్ జిల్లాలో ఇంకా చాలా ఉండొచ్చని వీళ్ళందరూ కూడా హిందూ యువకులే అని ప్రతి వ్యక్తికి కుడి చేతికే ఇలా చేయడం జరిగిందని దీనివల్ల తీవ్రమైన నొప్పి చేతిలో బలం లేకుండా అయిపోతుందని ఇది కేవలం హిందూ యువతకే ఇలా జరగడం చాలా బాధగా ఉందని వారు ఆవేదన వ్యక్తం


Medical test registration confirmation
Medical Examination Appointment Slip
Medical center information


Detailed candidate report
CANDIDATE INFORMATION
MEDICAL EXAMINATION: GENERAL
Dr. Nadera Sultana
MBBS, Reg. No: 67345


Detailed candidate report
CANDIDATE INFORMATION
MEDICAL EXAMINATION: GENERAL
Dr. Nadera Sultana
MBBS, Reg. No: 67345
FIT

చేస్తూ అయితే ఎస్ కె మెడికల్ సెంటర్ లో హిందువులకు ఇలా ఇన్ ఫెక్షన్ రావడం వెనుక మరో కోణం మెడికల్ మాఫియా లేదా హిందూ యువతను నీరుగార్చే జిహాది మాఫియా ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్ కె మెడికల్ సెంటర్ పై విచారణ చేపట్టి తగు కఠిన చర్యలు తీసుకొని మరొకరికి ఇలా జరుగకుండా హిందు యువతను కాపాడాలని ఆర్థికగాను ఆరోగ్యపరంగాను చాలా నష్టపోయామని ఈ సమస్యతో జీవితంలో ఇంకా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో తెలియని పరిస్థితిలో బ్రతుకుతున్నామని జరిగిన నష్టానికి గాను వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాదాతప్త హృదయంతో బాధితులు ప్రభుత్వాన్ని అధికారులను వేడుకుంటున్నారు.

# యుద్ధాలు చేసే యుగం ఇది కాదు

**లావోస్:** ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధ, రాజకీయ సంక్షోభాల వల్ల.. దక్షిణాసియా దేశాలపై తీవ్ర ప్రభావం పడుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యురేసియా, వెస్ట్ ఏషియా దేశాల్లో శాంతి, స్థిరత్వం నెలకొనాలని ఆయన ఆశించారు. లావోస్‌లో జరుగుతున్న 19వ ఈస్ట్ ఏసియా సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధ క్షేత్రాల నుంచి సమస్యలకు పరిష్కారాలు దొరకవన్నారు. దక్షిణాసియా ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని గురించి ప్రస్తావిస్తూ.. స్వేచ్ఛాయుత ఇండో పసిఫిక్ విధానాల వల్ల ఈ ప్రాంతంలో శాంతి నెలకొంటుందన్నారు. దక్షిణ చైనా సముద్రంలో శాంతి, భద్రత, స్థిరత్వం వల్లే.. ఇండో పసిఫిక్ ప్రాంతంలో శాంతి ఉంటుందన్నారు. సముద్ర కార్యకలాపాలన్నీ యూఎన్సీఎల్వోఎస్ కు అనుగుణంగా జరగాలని ఆయన కోరారు. నావిగేషన్, ఎయిర్‌స్పేస్‌పై స్వేచ్ఛ ఉండాలన్నారు. ప్రాంతీయ దేశాల విదేశీ విధానాలపై ఆంక్షలు ఉండవద్దు అన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, కానీ విస్తరణపై కాదన్నారు. యుద్ధాలు జరుగుతున్న దేశాల వల్ల .. గ్లోబల్ సౌత్ ప్రాంతంపై ప్రభావం పడుతోందన్నారు. బుద్ధుడి పుట్టిన దేశం నుంచి వచ్చానని, యుద్ధాలు చేసే యుగం ఇది కాదన్నారు. యురేషియాతోపాటు పశ్చిమాసియాలో శాంతిసుస్థిరతను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించాలని ప్రపంచ దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా దేశాల్లో జరుగుతున్న ఘర్షణలు.. గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘర్షణలను నివారించేందుకు ప్రయత్నించాలని ప్రపంచదేశాలకు సూచించారు. తాను బుద్ధుడు జన్మించిన దేశం నుండి వచ్చానన్నారు. అయితే యుద్ధరంగంలో సమస్యలకు పరిష్కారాలు మాత్రం దొరకవని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతతోపాటు అంతర్జాతీయ చట్టాలను సైతం గౌరవించాల్సి ఉందన్నారు. చర్చలకు, దౌత్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఆ క్రమంలో విశ్వ బంధు భారత్.. అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న మయన్మార్‌తో భారత్ కలిసి నడుస్తుందన్నారు. పొరుగుదేశం భారత్.. తన బాధ్యతను కొనసాగిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ యాక్ట్ ఈస్ట్ పాలసీలో తూర్పు ఆసియా సదస్సు అత్యంత ముఖ్యమైనదని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు.



**మోదీ మీరే డీల్ చేయాలి..**

**లేకుంటే మూడో ప్రపంచ యుద్ధమే..**

ఇజ్రాయెల్, లెబనాన్, ఇరాక్ దేశాల మధ్య పోరు రోజూ రోజుకు తీవ్రతరం అవుతుంది. అలాగే పలు దేశాల మధ్య సంబంధాలు సైతం ఉప్పు నిప్పు తరహాలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం లండన్ వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ జ్యూరిట్స్ అండ్ రైటర్స్ ఫర్ వరల్డ్ ఫీస్ స్పందించింది. ఈ ఘర్షణలను నిలుపుదల చేసేందుకు శాంతి దౌత్యం జరపాలని ప్రధాని మోదీకి ఈ ప్రపంచ సదస్సులో పాల్గొన్న ప్రముఖులు విజ్ఞప్తి చేశారు. అందుకోసం వెంటనే రంగంలోకి దిగాలని వారు సూచించారు. లేకుంటే మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశముందని వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## హర్యానాలో బీజేపీ ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఇదే

**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయాన్ని సాధించిన బీజేపీ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతోంది. అక్టోబర్ 15వ తేదీన పంచకుల లో ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉందని పంచకుల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యష్ గార్గ్ తెలిపారు. ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు 10 మంది సభ్యులతో కూడిన కమిటీని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి యష్ గార్గ్ నేతృత్వం వహిస్తున్నారు. హర్యానా కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ అగ్రనేతలు, ఆ పార్టీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. గత మార్చిలో మనోహర్ లాల్ ఖట్టర్ స్థానంలో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన బీజేపీ సీనియర్ నేత నయబ్ సింగ్ సైనీ తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

## రాష్ట్రీయ స్వయం సేవక్ విజయదశమి ఉత్సవాలు







**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 11:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్ లో గల వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఆవరణలో సాయంత్రం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కోరుట్ల నగర శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త గా జిల్లా ధర్మజాగరణ ప్రముఖ్ వేముల రామ్ రెడ్డి ఆయుధ పూజా నిర్వహించి తదనంతరం సభను ఉద్దేశించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు వివిధ హిందూ సంఘాల నాయకులు కార్యకర్తలు సనాతన హిందూ ధర్మ పరిరక్షకులు దేశభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హిందూ దేవి దేవతలపై దాడులను తీవ్రంగా ఖండించిన సనాతన ధర్మ పరిరక్షణ సమితి



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 11:** హైదరాబాద్ లో 10వ తేదీ రోజున నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఏరియాలో జరిగిన దుర్గా మాతా విగ్రహం ధ్వంసం చేసినందుకు కోరుట్ల పట్టణ సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండించారు ఇట్టి దుశ్చర్యకి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఎన్నో తరాలుగా ఏ ప్రభుత్వం పాలించినా హిందువులపై హిందూ దేవి దేవతల పైన దాడులు జరుగుతున్నాయి సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్నది ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే సనాతన ధర్మ పరిరక్షణ కోసం బలమైన చట్టాలు తీసుకురావాలని ముక్త కంఠంతో హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ హిందూ ఐక్యవేదిక కన్వీనర్ జనసేన నాయకులు వోడ్నాల రామారావు కో కన్వీనర్ హిందు వాహిని జిల్లా అధ్యక్షుడు అమర్ నాథ్ గట్ల ప్రకాష్ హిందు వాహిని కోరుట్ల పట్టణ అధ్యక్షుడు బాలె మహేష్ కుమార్ సాయికృష్ణ రంజిత్ మాసం విజయ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్ మద్దతు ఆ పార్టీకే.. ఎల్జీకి లేఖ సమర్పణ

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఒమర్ అబ్దుల్లా సారథ్యంలోని ప్రభుత్వానికి తాము మద్దతిస్తున్నట్టు పేర్కొంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి ఆ పార్టీ ఒక లేఖను అందించింది. ఇటీవల వెలువడిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో దోడా నియోజకవర్గం నుంచి 'ఆప్' అభ్యర్థి మెహ్రాజ్ మాలిక్ గెలుపొందారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన బలాన్ని సమకూర్చుతుంది. సొంతంగా 42 సీట్లలో ఎన్సీ గెలుపొందగా, భాగస్వామ్య పార్టీగా ఉన్న కాంగ్రెస్ 6, సీపీఎం ఒక సీటు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీని ఎన్సీ-కాంగ్రెస్ కూటమి దక్కించుకుంది. దీనికి తోడు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ఏడుగురిలో నలుగురు గురువారంనాడు ఎన్సీకి మద్దతు ప్రకటించారు. తాజాగా ఆప్ సైతం ఎన్సీకి మద్దతు తెలిపింది. నేషనల్ కాన్ఫరెన్స్ లెజిస్లేటివ్ గ్రూప్ నేతగా ఒమర్ అబ్దుల్లా ఎన్నికైనట్టు ఆ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా ఎల్జీని కోరేందుకు ఎన్సీ సన్నద్ధమవుతోంది.

## 'ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించండి'.. నితీశ్ కుమార్‌కు అఖిలేష్ విజ్ఞప్తి

**లక్నో:** జై ప్రకాష్ నారాయణ్ ఉద్యమం నుంచి ఉద్భవించిన నితీశ్ కుమార్ పార్టీ, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించాలని సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని జై ప్రకాష్ నారాయణ్ ఇంటర్నేషనల్ సెంటర్ (జేపీఎన్ఐసీ)ను సందర్శించేందుకు గురువారం రాత్రి ఆయన ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సోషలిస్ట్ నేత జై ప్రకాష్ నారాయణ్ (జేపీ) జయంతి సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి అఖిలేష్ యాదవ్ అక్కడకు చేరుకున్నారు. ఒక వాహనంపై ఏర్పాటు చేసిన జేపీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళి అర్పించారు. కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వం జేపీఎన్ఐసీ ప్రధాన ద్వారాన్ని మూసివేసి తన ప్రవేశాన్ని నిరోధించిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎన్డీయేకు మద్దతు వెనక్కి తీసుకోవాలని బీహార్ సీఎం, జేడీ(యూ) చీఫ్ నితీశ్ కుమార్‌ను కోరారు. 'చాలా మంది సోషలిస్టులు ఎన్డీయే ప్రభుత్వంలో ఉన్నారు. ఆ ప్రభుత్వం కొనసాగడానికి సహాయం చేస్తున్నారు. నితీశ్ కుమార్, ఆయన పార్టీ జై ప్రకాష్ నారాయణ్ ఉద్యమం నుంచి ఉద్భవించారు. జేపీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించేందుకు సోషలిస్టులను అనుమతించని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడానికి నితీశ్ కుమార్‌కు ఇది ఒక అవకాశం' అని అన్నారు. అయితే జేపీఎన్ఐసీలో పనులు జరుగుతున్నందున భద్రతా కారణాల వల్ల అఖిలేష్ యాదవ్‌ను అనుమతించలేదని అధికారులు వివరించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com